
RNI-TELTEL/2017/72695
2 నవంబర్ 2022

# శుభ తెలంగాణ

బుధవారం | మేడ్చల్
సంపుటి : 5, సంచిక :244
ఎడిటర్: ఎన్ సీ శేఖర్
వెల: 4 రూ/.
Website: www.subhatelangana.in
Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను....
శుభ తెలంగాణ దిన పత్రిక లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.
8142325167

## ప్రభుత్వ ఆస్తులను మోడీ సర్కారు అమ్మేస్తోంది



ప్రభుత్వ ఆస్తులను మోడీ సర్కారు అమ్మేస్తోంది :ఖర్గే 2024లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు. రాహుల్, కాంగ్రెస్ నేతృత్వంలో బీజేపీయేతర ప్రభుత్వం ఏర్పాటవుతుందని

వివరాలు2లో..

## బంగారు తెలంగాణ కేసీఆర్ కుటుంబం చేతిలో బందీ అయ్యింది

మంత్రి కేటీఆర్ 420 అని వైఎస్ షర్మిల అన్నారు. టీఆర్ఎస్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. బంగారు తెలంగాణ కేసీఆర్ కుటుంబం చేతిలో బందీగా మారిందని విమర్శించారు. కేసీఆర్ ఒక గజ దొంగ అన్న షర్మిల.. కాళేశ్వరం ప్రాజెక్టులో 70వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ధరణి పేరుతో భూములు కాజేసే కుట్రలకు తెరదీశారన్నారు. జగిత్యాల పాత బస్టాండ్ వద్ద నిర్వహించిన బహిరంగసభలో ఆమె ప్రసంగించారు.కేసీఆర్?కు మునుగోడు



వివరాలు2లో..

## సుశీ ఇన్ ఫ్రా నుంచి డబ్బు బదలాయింపుపై ఆధారాల్లేవు

సుశీ ఇన్ ఫ్రా నుంచి డబ్బుల బదలాయింపుపై ఎలాంటి ఆధారాలు లేవని ఎలక్షన్ కమిషన్ తేల్చి చెప్పింది. 5కోట్ల 24లక్షల రూపాయలను.. వివిధ బ్యాంకు ఖాతాలకు మళ్లించారని టీఆర్ఎస్ ఇటీవల ఈసీకి ఫిర్యాదు చేసింది. " టీఆర్ఎస్ కంప్లైంట్ ఇచ్చింది కానీ... అందుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు ఇవ్వలేదు" అని ఎలక్షన్ కమిషన్ క్లారిటీ ఇచ్చింది.బీజేపీ నాయకులు డబ్బులను మునుగోడు పరిధిలోని వ్యక్తులకు చెందిన వేర్వేరు బ్యాంక్ ఖాతాల్లో జమచేశారని మంత్రి కేటీఆర్ పదే




వివరాలు2లో..

## మోడీ మోసానికి, కేసీఆర్ ధోఖాకు బదులిస్తం



ఎన్నికల సమయంలో ప్రజలు తీసుకునే నిర్ణయమే రాష్ట్ర భవిష్యత్?ను మారుస్తుందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. మహిళా గర్జన సభకు తరలివచ్చిన ఆడబిడ్డలకు ధన్యవాదాలు తెలిపారు. ఆడబిడ్డలంతా తరలివచ్చి.. తమ ఆత్మ గౌరవాన్ని చాటారని అన్నారు. మోడీ చేస్తున్న మోసం, కేసీఆర్ ధోఖాకు సమాధానం ఇవ్వబోతున్నామని చెప్పారు.

వివరాలు2లో..

# మునుగోడులో ముగిసిన ఉప ఎన్నిక ప్రచారం

- మంగళవారం సాయంత్రం 6 గంటలతో ముగిసిన ఎన్నికల ప్రచారం
- గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల దాకా పోలింగ్
- బరిలో నిలిచిన 47 మంది అభ్యర్థులు

**ఈ నెల 6న వెల్లడి కానున్న ఉప ఎన్నిక ఫలితం**

నల్లగొండ : మునుగోడు ఉప ఎన్నిక ప్రచారం మంగళవారం సాయంత్రం 6 గంటలకు ముగిసింది. 25 రోజుల పాటు ఆయా పార్టీలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాయి. రోడ్ షోలు, ర్యాలీలతో మునుగోడు సందడిగా మారింది. మొత్తంగా ప్రచార సమయం ముగియడంతో.. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఆయా పార్టీల నేతలు తమ ప్రాంతాలకు తిరిగి వెళ్తున్నారు. దీంతో మునుగోడు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు ఖాళీ అయ్యాయి. ఈ ఉప ఎన్నిక పోరులో టీఆర్ఎస్ నుంచి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ తరపున పాల్వాయి స్రవంతి రెడ్డి, బీజేపీ తరపున రాజగోపాల్ రెడ్డి బరిలో ఉన్నారు. మొత్తంగా 47 మంది బరిలో ఉన్నారు.

ఈ నెల 3వ తేదీన ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. 6వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. మునుగోడు నియోజకవర్గం పరిధిలో 2,41,855 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 50 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారు. 5,686 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నప్పటికీ, కేవలం 739 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం పోలింగ్ కేంద్రాలు 298 ఏర్పాటు చేశారు. అర్బన్‌లో 35, రూరల్‌లో 263 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. 105 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. మునుగోడు నియోజకవర్గ పరిధిలో ఓటరు స్లిప్పుల పంపిణీ ఇప్పటికే పూర్తయింది. ఆన్‌లైన్‌లో కూడా ఓటరు స్లిప్పులను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. తొలిసారి కొత్త నమూనా ఓటరు కార్డులను పంపిణీ చేశారు.




## బీజేపీ డ్రామాలను నమ్మొద్దు



చండూరు : స్వార్థం, అహంకారంతో వచ్చిన మునుగోడు ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలని మంత్రి హరీశ్‌రావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మునుగోడు నియోజకవర్గం చండూరులో నిర్వహించిన రోడ్ షోలో మంత్రి మాట్లాడారు. "దుబ్బాక,

వివరాలు2లో..

## పక్కా ప్లాన్ తో దాడులు చేశారు

గత కొన్ని రోజులుగా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పైన కక్ష సాధింపు జరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. సెల్ ఫోన్ ట్యాప్ చేయడంతో పాటు కుట్రలు జరుగుతున్నాయన్నారు. పలిమెల గ్రామంలో ఈటల కాన్వాయ్ పై జరిగిన దాడిని ఆయన ఖండించారు. బీజేపీ గెలుపు కోసం పనిచేస్తున్న ఈటలపై కుట్ర జరుగుతోందని, ఈటల మొహం చూడొద్దని అసెంబ్లీకి రాకుండా అడ్డుకున్నారన్నారు. అసెంబ్లీ లో శాసనసభ్యులను సివిల్ పోలీసులు అరెస్ట్ చేయడం చరిత్రలో లేదన్నారు. పలివెల గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తుంటే దాడులకు దిగారని, పక్కా ప్లాన్ తో ఇలా చేశారన్నారు. పోలీసులు వద్దు అని చెప్పినా వినకుండా %u=ా% నేతలు దాడులకు దిగినట్లు చెప్పారు.పలివెల గ్రామంలో ఓట్లు రావని..



మునుగోడులో ఓటమి భయంతో.. బస్తాల్లో రాళ్లు నింపుకుని తిరుగుతున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. కర్రలు, రాళ్లతో ఎందుకు తిరుగుతున్నారు ? గతంలో మీటింగ్ అడ్డుకున్న టీఆర్ఎస్ శ్రేణులు ఈరోజు రాళ్ల దాడికి పాల్పడ్డారన్నారు. %u=ా% శ్రేణులు దాడి జరిపిన అనంతరం గ్రామంలో

వివరాలు2లో..

## రైతు బంధు కావాలా.. రాబందు కావాలా..

### గరీబోళ్ల పార్టీ నాయకుడు కేసీఆర్‌కు ఓటేయండి..

పేదవాళ్లను పట్టించుకునే నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు మంత్రి కేటీఆర్. ధనవంతులను మరింత పెద్దవాళ్లను చేశారు ప్రధాని నరేంద్రమోటడీ అని మండిపడ్డారు. మునుగోడు రోడ్డు షోలో ఆయన మాట్లాడారు. రంగస్థలంలోని పాటని వాడుకున్నారు మంత్రి కేటీఆర్. మీరు ఏ గట్టున ఉంటారో ఆలోచించుకోవాలని చెప్పారు.మునుగోడు ఉప ఎన్నిక రెండు భావజాలాల మధ్య ఊగిసలాడుతోందని అన్నారు. పేదవాళ్లను పట్టించుకునే నాయకుడు సీఎం కేసీఆర్ అని తెలిపారు.14 నెలల్లో మునుగోడును బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తాం. నారాయణపురం ప్రజలు ఏ గట్టున ఉంటారో తేల్చుకోవాలి. మందు, మటన్ పెట్టగానే గందరగోళం కావొద్దు. ఎవరి వల్ల మన బతుకులు బాగుపడుతాయో ఆలోచించండి. మనది పేదల ప్రభుత్వం.. బీజేపీది పెద్దల ప్రభుత్వం. రైతు బంధు కావాలా%ా% రాబందు కావాలా.. ఆలోచించుకోండి.మోదీ అధికారంలోకి వచ్చాక ఒక్క మంచి పని చేయలేదు. మోదీ ప్రభుత్వం ఏర్పడిన సమయంలో సిలిండర్ ధర రూ. 400 ఉంటే.. ఇప్పుడు రూ. 1200లకు పెంచిండు. ఎంత బలుపు. అయినా నాకే ఓటు వేస్తారని, వారికి చైతన్యం లేదనే బలుపుతో వారు ఉప ఎన్నిక తీసుకొచ్చారు. ఉప్పు, పప్పు, చింతపండుతో పాటు అనేక నిత్యావసరల ధరలు పెరిగాయి. పెట్రోల్ ధర రూ. 70 ఉండే.. ఇప్పుడు రూ. 110. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగితే ఆర్టీసీ ఛార్జిలు కూడా పెరుగుతాయి. సామాన్యుడి బతుకును మోదీ నాశనం చేశాడు. కార్పొరేట్లను కడుపులో పెట్టుకుని చూసుకుంటుండు అని కేటీఆర్ పేర్కొన్నారు.ఇక్కడ పోరాటం జరుగుతుంది.. రెండు భావజాలాల మధ్యన. రెండు పార్టీల మధ్యన, కానీ ఇద్దరు



వివరాలు2లో..

## బీజేపీ డ్రామాలను నమ్మొద్దు

-మొదటి పేజి తరువాయి
హుజురాబాద్ ఎన్నికల్లో ఆడిన డ్రామాలనే బీజేపీ నాయకులు మళ్లా మొదలు పెట్టింర్రు . వారి మాటాలకు పడవద్దు. ఓడిపోయేవాడు ఆగం ఆగం చేస్తడు . టీఆర్ఎస్ శ్రేణులు జాగ్రత్తగా ఉండాలే" అని సూచించారు.గ్యాస్ ధర రూ. 400 నుంచి రూ. 1200 చేశారని,డీజిల్, పెట్రోల్ రేట్లు అమాంతం పెంచారని,ప్రభుత్వ సంస్థలను అమ్మేశారని దుయ్యబట్టారు.' బాయి దగ్గర మోటర్లకు మీటర్లు పెడుతాం అంటున్నారు.రేట్లు పెంచుతాం అంటున్నారు. ఇటువంటి వాళ్లకు ఓట్లు వేయవద్ద' ని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో కారును పోలిన గుర్తులు పెట్టించారని ప్రజలుజాగ్రత్త గా చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, బీజేపీ పార్టీ ఒక్క పనైనా చేసిందా అని ప్రశ్నించారు.సీఎం కేసీఆర్ మునుగోడు నియోజకవర్గానికి వెయ్యి ఇండ్లు ఇస్తే రాజగోపాల్ రెడ్డి పేదలకు ఒక్క ఇల్లు కట్టలేదని విమర్శించారు. ప్రతి మూడు నెలలకు నియోజకవర్గానికి వచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. మంత్రి హరీశ్‌రావు వెంట మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, ఎమ్మెల్యేలు వినయ భాస్కర్, సుమన్,ఎమ్మెల్సీ ఎల్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు తెలంగాణ కేసీఆర్ కుటుంబం చేతిలో బందీ అయ్యింది

-మొదటి పేజి తరువాయి
అభివృద్ధి ఇప్పుడు గుర్తుకొచ్చిందా అని షర్మిల ప్రశ్నించారు. 8 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా ఉండి ఏం అభివృద్ధి చేశారని నిలదీశారు. ఎన్నికలు వచ్చినప్పుడే అభివృద్ధి గుర్తుకొస్తుందని విమర్శించారు. రుణమాఫీ చేయకపోవడంతో రాష్ట్రంలో 8 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే.. ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఒక కంటి డాక్టర్ అని.. అయినా అతనికి ప్రజాసమస్యలు కనిపించవని ఎద్దేవా చేశారు. ఎస్సారెస్పీ కాలువల మరమ్మతులు చేయించి లక్షా 60 వేల ఎకరాలకు నీళ్ళు అందించిన ఘనత వైఎస్సార్?దేనని షర్మిల తెలిపారు. జేఎన్టీయూ, అగ్రికల్చర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, ఇంటర్ కాలేజీలు ఏర్పాటు చేశారని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గంలోని 22వేల కుటుంబాలు గల్ఫ్?లో బతుకుతున్నాయని.. గల్ఫ్ బాధితులను సీఎం కేసీఆర్ మోసం చేశారని విమర్శించారు.

## సుశీ ఇన్ ఫ్రా నుంచి డబ్బు బదలాయింపుపై ఆధారాల్లేవు

-మొదటి పేజి తరువాయి
పదే చెప్పారు. అయితే ఈ ఆరోపణలను సుశీ ఇన్ ఫ్రా ఎండీ సంకీర్త్ రెడ్డి మొదటినుంచీ ఖండిస్తున్నారు. తమ కంపెనీ మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ నాయకులు కావాలనే ఈ విధంగా చేస్తున్నారని ఫైర్ అయ్యారు బీజేపీ నేతలు. డబ్బుల మళ్లింపుపై ఆధారాలు లేవని ఈసీ చెప్పడంతో.. మునుగోడు బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డికి ఊరట లభించినట్టు అయింది.

## పారిశుధ్య కార్మికురాలికి బి ఎల్ ఆర్ ట్రస్ట్ చేయూత.



(కాప్రా /శుభ తెలంగాణ)ఆపదలో ఉన్నవారికి బి ఎల్ ఆర్ ట్రస్ట్ అండగా నిలుస్తుందని నేమూరి మహేష్ గౌడ్ అన్నారు. చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ లో పనిచేసే పారిశుధ్య కార్మికురాలు వర లక్ష్మి ఇటీవల రోడ్ ప్రమాదంలో గాయపడింది.చేతి ఎముకలు విరిగాయి. చికిత్స ఖర్చుల కోసం బి ఎల్ ఆర్ ట్రస్ట్ తరఫున నేమూరి మహేష్ గౌడ్ మంగళవారం రూ.10,000 నగదు అందజేశారు.ఎస్ఎఫ్ఏ ప్రసాద్, సునీల్ రెడ్డి పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రకు ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీ ర్యాలీగా బయలుదేరిన ఆర్ఎల్ఆర్..



(శుభ తెలంగాణ /ఉప్పల్)భారత్ జోడో యాత్ర హైదరాబాద్ కు చేరుకున్న సందర్భంగా నక్లెస్ రోడ్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం లో అన్ని డివిజన్ ల నుండి భారీ ఎత్తున నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు మరియు అభిమానులు వేలాదిమంది తో రామంతపూర్ డివిజన్ ప్రధాన దారి గుండా భారీ ర్యాలీ నిర్వహించారు రహదారి గుండా ప్రజలందరూ స్వచ్ఛందంగా రాహుల్ గాంధీ కాబోయే భారత ప్రధాని అని భారీ ఎత్తున నినాదాలు చేశారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే రాహుల్ గాంధీ నాయకత్వం ఇప్పుడున్న పరిస్థితుల్లో దేశానికి ఎంతో అవసరం ఉందని ప్రజలందరూ అభివాదం చేస్తూ ర్యాలీకి భారీ సంఘీభావం తెలిపారు అనంతరం తెలుగు తల్లి ఫ్లైఓవర్ వద్ద యాత్ర లో భారత్ జోడో యాత్రకు స్వాగతం పలికి రాహూల్ గాంధీ మరియు పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ల తో కలిసి నెక్లేస్ ప్రధాన రోడ్ మార్గం ద్వారా సభ స్థలికి చేరుకోవడంజరిగింది.

# యువతరం ఎటు?

### మునుగోడులో తొలిసారి ఓటేయనున్న 8,432 మంది యువత

: దేశమంతా ఆశక్తితో గమనిస్తున్న మునుగోడు ఉప ఎన్నిక ప్రచారం తారాస్థాయికి చేరి పోలింగ్‌కు చేరువైంది. నవంబర్ 3న జరగనున్న ఉప ఎన్నికల పోలింగ్‌లో ఎంత ఎక్కువ శాతం ఓటింగ్ నమోదైతే అంత లాభమనే కోణంలో ఎవరికి వారుగా పార్టీలు, అభ్యర్థులు లెక్కలు వేసుకుంటున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపుపై ధీమాతో ఉండగా, ఓటర్లు మాత్రం గుంభనంగా వ్యవహరిస్తున్నారు. మునుగోడు నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,41,855 మందికాగా, ఇందులో పురుష ఓటర్లు 1,21,662 మంది, మహిళా ఓటర్లు 1,20,126 మంది, థర్డ్ జెండర్ 7 ఓట్లు ఉన్నాయి. ఎన్నారై ఓటర్లు పురుషులు 10 మంది ఉన్నారు.

ఈ నియోజకవర్గంలో 48మంది పురుష సర్వీస్ ఓటర్లు, ఇద్దరు మహిళా సర్వీస్ ఓటర్లు ఉన్నారు. వీరు నవంబర్ 3న నేతల భవితవ్యాన్ని నిర్ణయించనున్నారు. కాగా కులాల వారీగా తీవ్ర చర్చకు నిలయంగా మారిన మునుగోడులో 80ఏళ్లకు పైబడిన సీనియర్ ఓటర్లు 2576, దివ్యాంగ ఓటర్లు 5686 మంది ఉన్నారు. 18నుంచి 19ఏళ్ల మధ్య వయసులోని నూతన ఓటర్లు 8432 మంది తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇక 20నుంచి 21ఏళ్ల నడుమ వయసున్న ఓటర్లు 8472 మంది, 22నుంచి 25ఏళ్ల మధ్యలో 20,472 మంది ఓటర్లు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్న పరిస్థితి నెలకొంది. ఇక 31నుంచి 40ఏళ్ల మధ్య వయస్కు ఓటర్లు 64,721 మంది, 41నుంచి 50ఏళ్ల మధ్య వయసులోని 47,430మంది ఓటర్లు నేతల తలరాతలను మార్చేందుకు నియోజక వర్గంలో ఎదురు చూస్తున్న పరిస్థితి ఉంది. ఇక 51నుంచి 60ఏళ్ల మధ్యలో 32,120మంది, 61నుంచి 70ఏళ్ల మధ్యలో 19,655మంది, 71నుంచి 80ఏళ్ల నడుమ 9723 మంది ఓటర్లున్నారు. అర్బన్ ప్రాంతాల్లో 35 పోలింగ్ కేంద్రాలుండగా, రూరల్ ఏరియాల్లో 263 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. మునుగోడు ఎన్నికలు మొదటి నుంచీ అత్యంత హీట్‌ను రేకెత్తించి ప్రధాన పార్టీలన్నీ ప్రతిష్టగా తీసుకొని ప్రచారం చేశాయి. ఈ ఎన్నికల ప్రచారంలో జాతీయస్థాయి అంశాలతోపాటు, రాష్ట్ర సమస్యలు, హామీలను అన్ని పార్టీలు ప్రజలకు గుర్తుచేస్తూ ముందుకుసాగాయి.క సోషల్ మీడియాలోనూ ప్రచారానికి పెద్దగా ప్రాధాన్యత కల్పిస్తూ పార్టీలు జోరుగా ముందుకు సాగాయి. ప్రచారాన్ని ప్రతి క్షణం సోషల్ మీడియా గ్రూపుల్లో పోస్టులు చేసి అన్ని వయసుల వారికి చేరేలా, వారిని ఆకర్శించేలా చర్యలు తీసుకున్నారు. అన్ని వయసుల వారి ఆదరణ పొందేలా పార్టీలన్ని పక్కా ప్రణాళికలతో ప్రచారం పూర్తి చేశాయి. ఇక ఏజ్ గ్రూపుల వారీగా ఓటర్లు పార్టీల ప్రచారంతో ఎంత మేర ప్రభావితమయ్యారో ఈనెల 3న జరిగే పోలింగ్ తర్వాతే వెల్లడి కానుంది.



## మోడీ మోసానికి, కేసీఆర్ ధోఖాకు బదులిస్తం

-మొదటి పేజి తరువాయి
కేసీఆర్?ను వంద మీటర్ల గోతిలో పాతిపెట్టే అవకాశం వచ్చిందని అన్నారు. ప్రజలను మోసం చేసిన బీజేపీకి గుణపాఠం చెప్పాలని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఇక్కడ జరిగిన ఎన్నికల్లో బీజేపీకి డిపాజిట్ కూడా రాలేదని ఆయన ఎద్దేవా చేశారు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్?ను చంపాలని చూస్తున్నాడని రాజగోపాల్ రెడ్డి పై రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఆడబిడ్డలకు పదవులు ఇచ్చి గౌరవించిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. డబుల్ బెడ్రూం, రైతు రుణమాఫీ, దళితులకు భూమి ఇవ్వని కేసీఆర్.. ఎన్నికలు వచ్చే సరికి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఓటు ఎలా అడుగుతున్నాడని ప్రశ్నించారు. ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచి ఇప్పుడు అభివృద్ధి పేరుతో ప్రజల ముందుకు వస్తున్నారని బీజేపీ నేతలపై మండిపడ్డారు. మీ ఆడబిడ్డను మీ చేతుల్లో పెడుతున్నా పాల్వాయి స్రవంతిని గెలిపించండి అంటూ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. నిండు మనసుతో ఆడబిడ్డను ఆశీర్వదించండి అంటూ రేవంత్ రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు.

## లక్కారంలో మంత్రి కేటీఆర్ కి ఘన స్వాగతం పలికిన ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, టీ ఆర్ ఎస్ కార్యకర్తలు...



(శుభ తెలంగాణ/చౌటుప్పల్ లక్కారం ) మునుగోడు ఉపఎన్నిక లో భాగంగా ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపూర్ రోడ్ షో కి బయలుదేరుతున్న మంత్రి కేటీఆర్ కి లక్కారంలో ఘన స్వాగతం పలికిన ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి.ఈ కార్యక్రమంలో చింతల వెంకటేశ్వర్ రెడ్డి ,కార్పొరేటర్లు ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ (టిఆర్ఎస్) సీనియర్ నాయకులు బద్దం భాస్కర్ రెడ్డి, గడ్డం రవికుమార్,గరిక సుధాకర్, అరటికాయల భాస్కర్ ముదిరాజ్, లేతాకుల రఘుపతి రెడ్డి, సుడుగు మహేందర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి , మేకల ముత్యం రెడ్డి, పల్లె నర్సింగరావు ,డాక్టర్ బి.వి చారి, వేముల సంతోష్ రెడ్డి, గిల్బర్ట్, పెద్దాపురం కుమార స్వామి, కొరపక అంజి,జెసిబి రాజు, మస్క సుధాకర్,పిట్టల నరేష్ ముదిరాజ్,ఉప్పల్ నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఎం.కె బద్రుద్దీన్,ఇర్షద్ ఖాన్ ఉప్పల్ ఖాన్,ఎండీ. రాఫీక్ ఎండి గౌస్,చిన్న దుర్గయ్య, నాగారం బాబు,నందికంటి శివ,స్వీట్ హౌస్ రాజ్, మోహన్,రాజ్ కుమార్,వెంకటేశ్వర్ రెడ్డి,సిద్ధి రాములు, తిరుమలేష్,వాసు,శ్రీనివాస్ రెడ్డి,నాగి రెడ్డి,మహేందర్, మహిళా నాయకురాలు గాదె నిర్మలా రెడ్డి,స్థానిక టిఆర్ఎస్ (బి ఆర్ ఎస్) నాయకులు నవీన్ రెడ్డి,దుబ్బాక శశిధర్ రెడ్డి,సంజయ్ బాబు,వెంకటేష్ యాదవ్,నవీన్, ప్రవీణ్,టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,మహిళలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## ప్రభుత్వ ఆస్తులను మోడీ సర్కారు అమ్మేస్తోంది

-మొదటి పేజి తరువాయి
ధీమా వ్యక్తం చేశారు. 'భారత్ జోడో యాత్ర'లో భాగంగా రాహుల్ గాంధీ హైదరాబాద్ కు చేరుకున్న సందర్భంగా నెక్లెస్ రోడ్డులో ఏర్పాటుచేసిన సభలో ఖర్గే ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమన్నారు. ఇందుకు సోనియా గాంధీ ఆనాడు సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారన్నారు. అభివృద్ధి చేయాలని అధికారం ఇస్తే టీఆర్ఎస్ అలాంటి ప్రయత్నాలు చేయడం లేదని విమర్శించారు. పలు రాష్ట్రాల్లో సీఎం కేసీఆర్ పర్యటిస్తున్నారని.. మొదట తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పలు బిల్లులను కాంగ్రెస్ వ్యతిరేకిస్తే... టీఆర్ఎస్ మద్దతిచ్చిందని గుర్తు చేశారు. దీన్ని బట్టి కేసీఆర్, మోడీ ఒక్కటేనని ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. కలిసి కట్టుగా పని చేసుకుంటున్న ప్రజలను విడగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.ప్రధానంగా మత సామరస్యానికి ప్రతీక హైదరాబాద్ అని ఖర్గే అభివర్ణించారు. రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ పక్కనే తన నియోజకవర్గం కూడా (కర్ణాటకలో) ఉందన్నారు. దేశాన్ని విడగొట్టాలని, విద్వేషాలు రెచ్చగొట్టాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. 13 లక్షల ఉద్యోగాలు ఖాళీ ఉన్నా.. మోడీ ప్రభుత్వం భర్తీ చేయడం లేదన్నారు. కేవలం 75 వేల ఉద్యోగాలు ఇచ్చి.. గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. అధికారంలోకి రాకముందు.. 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అబద్ధాలు చెప్పారని ఆయన విమర్శించారు. జీఎస్టీ, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యలు ఇలా ఎన్నో దేశాన్ని చుట్టేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశం ఎలా ముందుకు వెళుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులను అమ్ముకుంటూ పాలన కొనసాగిస్తుండడం దారుణమన్నారు. అందరూ కలిసి కట్టుగా నిలబడి బీజేపీకి అడ్డుకట్ట వేయాలని కోరారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు నడవాలని రాహుల్ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు.

## రైతు బంధు కావాలా.. రాబందు కావాలా..

-మొదటి పేజి తరువాయి
వ్యక్తుల మధ్యన కాదు. 18 వేల కోట్లకు అమ్ముడుపోయిన రాజగోపాల్ రెడ్డి. ఇంటింటికీ తులం బంగారం ఇచ్చిన ఇస్తడు. తులం బంగారం ఇచ్చిన తీసుకోండి.. అవన్నీ దొంగల పైసలు.. గుజరాత్ వాళ్ల పైసలు. గరీబోళ్ల పార్టీ నాయకుడు కేసీఆర్‌కు ఓటేయండి. బీజేపీకి ఓటుతోనే సమాధానం చెప్పండి. మునుగోడును సస్యశ్యామలం చేయబోతున్నాం. రాచకొండకు కూడా లిఫ్ట్‌లు పెట్టిస్తాం. ఆలోచన చేయండి.. ఆగం కాకండి.. డబ్బుకో, మందుకో లొంగిపోయి బీజేపీకి ఓటేస్తే.. మన కంట్లో మనమే పొడుచుకున్నట్టే అని తెలిపారు.మునుగోడు ఉప ఎన్నిక ఎందుకు వచ్చిందో మీకందరికీ తెలుసు. ఏ ఎమ్మెల్యేనైనా పైకి పోతే ఉప ఎన్నిక వస్తది. ఇక్కడ్నేమో అమ్ముడుపోతే వచ్చింది. రాజగోపాల్ రెడ్డి 18 వేల కోట్ల కాంట్రాక్ట్ కు మునుగోడు ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టాడు. నాలుగేండ్ల నుంచి ఒక్క పని కూడా చేయలేదు. మునుగోడు ప్రజలను తులం బంగారం ఇచ్చి అయినా సరే గెలుస్తాననే ధీమాతో ఈ ఎన్నిక రుద్దిండు. మోదీ అహంకరాం, రాజగోపాల్ రెడ్డి మదంతో వచ్చిన ఎన్నిక ఇది.

## పక్కా ప్లాన్ తో దాడులు చేశారు

-మొదటి పేజి తరువాయి
ప్రజలను డిస్టర్బ్ చేయకుండా ఎమ్మెల్యే ఈటల వెనక్కి తిరిగారన్నారు. దాడి చేసినవాళ్లను అరెస్ట్ చేయాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. దాడులకు తాము భయపడమన్నారు. బీజేపీ నేతల కార్లు మాత్రం తనిఖీలు చేస్తారని..%u=ా% వాహనాలు అలాగే వదిలేస్తారన్నారు. నవంబర్ మూడో తేదీన మునుగోడు ప్రజలు సీఎం కేసీఆర్ కు బుద్ధి చెబుతారన్నారు.

## హై కోర్ట్ న్యాయవాది ఆది వెంకటేశ్వరరావు ను సన్మానించిన టిఆర్ఎస్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి...



(శుభ తెలంగాణ /కాప్రా)కాప్రా డివిజన్ హైటెక్ కాలనీకి చెందిన హై కోర్ట్ న్యాయవాది ఆది వెంకటేశ్వరరావు ని తెలంగాణ హైకోర్టు గవర్నమెంట్ ప్లీడర్ గా నియమించిన సందర్భంగా ఆయనను సన్మానించిన తెరాస సీనియర్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి.ఈ కార్యక్రమంలో బైరి నవీన్ గౌడ్,అల్లం గణేష్ యాదవ్,ముదిగొండ కాశీనాథ్, కిరణ్ గౌడ్,నాగరాజు,కృష్ణ ,పప్పు మరియు శివ లు పాల్గొన్నారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
బుధవారం | మేడ్చల్
2 నవంబర్ 2022
www.subhatelangana.in



# దేశ ఐక్యత కోసమే భారత్ జోడోయాత్ర

## కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్





మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్,రాజీవ్ గృహకల్ప 16,17 వ వార్డుల నుండి నెక్లెస్ రోడ్ బహిరంగ సభకు కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర హైదరాబాద్,నెక్లెస్ రోడ్డుకు చేరుకున్న సందర్భంగా బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళాలు, జెండా ఊపి బారి సంఖ్యలో బయలుదేరారు. ఈ సందర్భంగా నక్క శివలింగం గౌడ్ మాట్లాడుతూ దేశ ఐక్యత కోసం రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతం చేయాలని కోరారు. ఈ యాత్రతో కాంగ్రెస్ పూర్వ వైభవం వస్తుందని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా భావించి ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ బహిరంగసభకు సైదులు, రమేష్, భూషణ్, దర్శన్, యాదగిరి, మహిళలు, తదితరులు బారిసంఖ్యలో తరలివెళ్లారు.

# బి ఆర్ ఎస్ పార్టీ మహిళా నాయకుల ఆధ్వర్యంలో నిరసన

- కేంద్ర ప్రభుత్వం నిత్య అవసరాల వస్తువుల ధరల పెంపు అమానుషం జడ్పీటీసీ ...కామిరెడ్డి శ్రీలత



మణుగూరు మండలంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయము నుంచి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సెంటర్ వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శాసనసభ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా ఆదేశాల మేరకు ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బూర్గంపాడు జడ్పీటీసీ శ్రీమతి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న నిత్యవసర వస్తువులు వంటగ్యాసులు పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలి అని డిమాండ్ చేశారు, వంట గ్యాస్ నిత్యవసర వస్తువులు డీజిల్ పెట్రోల్ ధరలను బిజెపి పార్టీ పెంచుతుందని విమర్శించారు .పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు , రాష్ట్ర ప్రజలను రోడ్డుపైకి తెచ్చిన ఘనత మోడీ సర్కార్ కి దక్కుతుంది అన్నారు, దేశాన్ని కాపాడే ముందుకి నడిపించే శక్తి నేడు సీఎం మాత్రమే ఉందని సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో మహిలల కోసం చేపడుతున్న అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేశారు, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని నిరసనలు చేపట్టారు ,కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న ధరలకు మధ్యతరగతి కుటుంబాలు చాలా కష్టపడుతున్నాయని వివరించారు ఈ కార్యక్రమంలో బూర్గంపాడు జడ్పీటీసీకామిరెడ్డి శ్రీలత . బూర్గంపాడు మండలం మహిళ అధ్యక్షురాలు లలిత , మాజీ ఎంపిటిసి దాసరి వెంకటరమణ , మహిళల నాయకులు, మహిళ కార్యకర్తలు, మహిళ మండలి విభాగము, స్థానిక మహిళలు పాల్గొని విజయవంతం చేసారు.

### మూడు దేశాల మైనారిటీలకు పౌరసత్వం

అఫ్గానిస్తాన్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ కు చెందిన మైనారిటీలకు భారత పౌరసత్వం ఇచ్చేందుకు ఉద్దేశించిన నోటిఫికేషన్‌ను కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ మంగళవారం జారీ చేసింది. ఈ మూడు దేశాల నుంచి వచ్చి గుజరాత్‌లోని మెహసానా, ఆనంద్ జిల్లాల్లో నివసిస్తున్న హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులకు 1955 నాటి పౌరసత్వం చట్టం కింద పౌరసత్వాన్ని మంజూరు చేసే అధికారం జిల్లా కలెక్టర్లకు కేంద్రం ఇచ్చింది.

# అమరవీరుల స్మారక వారోత్సవాలు






- అమరవీరుల ఆశయ సాధనకై పోరాడదాం
- సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో పలు అమరవీరుల స్థూపాల దగ్గర జెండా ఆవిష్కరణ..

ఇల్లందు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు మండలంలో గల పలు ప్రాంతాల్లో న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు భూమికోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం అసువులు బాసిన అమరవీరుల ఆశయ సాధనకై పోరాడాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు పట్టణ కార్యదర్శి కొక్కు సారంగపాణి పిలుపునిచ్చారు.

ఈరోజు అమరవీరుల స్మారక వారోత్సవాల్లో భాగంగా ఇల్లందు పట్టణం బస్టాండ్ సెంటర్లో గల పగడాల వెంకన్న స్థూపం, కరెంట్ ఆఫీస్ ఏరియాలో బర్రా వీరస్వామి స్థూపం, సీఎస్పీ బస్తీలోని దండు మైసయ్య స్మారక స్తూపాల వద్ద జెండాలు ఆవిష్కరణ చేసి వర్ధంతులు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీడిత ప్రజల విముక్తికై నూతన ప్రజాస్వామిక విప్లవ సాధనకై ప్రతిఘటనోద్యమ మార్గంలో పనిచేస్తున్న క్రమంలో ఎంతో మంది నాయకులు కార్యకర్తలు తమ విలువైన ప్రాణాలను తృణపాయంగా అర్పించారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఆలంబిస్తున్నాయని విమర్శించారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అమరవీరుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోడేటి నాగేశ్వరరావు, ఎదులాపురం గోపాలరావు,రామిశెట్టి నరసింహారావు, డి.మోహన్ రావు, బొగ్గారపు రాజు, భూక్య మాంగ్యా, రాసాల లింగం, ఎన్.ప్రసాద్, దొంతు వాసు, మోర వెంకటేశ్వర్లు,కాట్రగడ్డ నాగేశ్వరరావు,రషీద్,చిరంజీవి, సలీం, శ్యామ్,భిక్షపతి తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# "డయల్ యువర్ ఎస్పీ" కార్యక్రమానికి విశేష స్పందన

**ఇక నుండి ప్రతి నెల ఒకటో తేదీన డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం : ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపీఎస్ డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మొదటిసారిగా చేపట్టిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని తెలిపారు. మంగళవారము ఉదయం 11.30 నుండి గంట పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి మొత్తం 19 ఫిర్యాదులు/సమస్యలను స్వీకరించడం జరిగిందని తెలిపారు. బాధితుల సమస్యల పరిష్కారం కొరకు వెంటనే అధికారులు చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ సమయంలో ఫోన్ ద్వారా తమ సమస్యలను తెలుసుకోలేని బాధితులు ఎస్పీ కార్యాలయానికి వచ్చి నేరుగా తమని సంప్రదించవచ్చని కోరారు. ఇక నుండి ప్రతి నెల ఒకటో తేదీన ఈ "డయల్ యువర్ ఎస్పీ"కార్యక్రమం ఉంటుందని తెలియజేసారు.

# తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించిన గిరిజన బిడ్డలు



మండల పరిధిలో గల బుడ్డగుడెం గ్రామానికి చెందిన గిరిజనుల భుములు లాక్కునేందుకు అటవీశాఖ అధికారులు ప్రయత్నిస్తున్నరని ఆరోపిస్తూ తాసిల్దార్ కార్యాలయం ముందుగిరిజనపొడు రైతులు ధర్నా నిర్వహించారు. సోమవారం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా హక్కుల నిర్ధారణ జరగకుండా సేద్యం చేస్తున్న భూములలోకి వచ్చి మహిళలు అని కూడా చూడకుండా విచక్షణారహితంగా అటవీశాఖ అధికారులు కొట్టారని అటవీశాఖ అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు ధర్నా జరిగింది. సమస్యలతో కూడిన వినతపత్రాన్ని రైతులు ఇవ్వడం జరిగింది. స్పందించిన స్థానిక తహశీల్దార్ భగవాన్ రెడ్డి ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి దర్యాప్తు చేసి న్యాయపరంగా,న్యాయం చేందుకు కృషి చేస్తా అని అప్పటి వరకు గొడవలకు వెళ్లి ఇబ్బందులు గురికావొద్దని ఆయన వారికి హామీఇచ్చారు. రైతులు ధర్నా విరమణ చేశారు..

# భారత్ జోడో యాత్రలో చిలుక మధుసూదన్ రెడ్డి



భారత్ జోడో యాత్రలో భాగంగా కదలి వచ్చిన వేలాది మంది యువతతో అడుగులు వేస్తూ...దేశాన్ని ఐక్యం చేస్తూ ముందుకు కదులుతూ పాదయాత్ర కొనసాగిస్తున్న రాహుల్ గాంధీ జోడో యాత్ర తెలంగాణ రాష్ట్రంలో దిగ్విజయంగా కొనసాగుతుంది. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి జ్ఞాపికను బహుకరించి అతని వెంట అడుగులో అడుగు వేసి పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి చిలుక మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ రాకతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ఆదరణ మరింత పెంపొందించుకొని రాబోయే ఎన్నికల్లో తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని చిలుక మధుసూదన్ రెడ్డి తెలిపారు.

# అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

- ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్



ఆదిభట్ల మున్సిపాలిటీలోని 9వ వార్డులో అండర్ డ్రైనేజీ నిర్మాణం కొరకు 28లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న అండర్ డ్రైనేజీ పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్ పాలక వర్గం సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ...ఆదిభట్ల మున్సిపాలిటీని అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్డ్ కౌన్సిలర్ మర్రి నిరంజన్ రెడ్డి,పల్లె సాయిబాబా గౌడ్ ,గుడి దేవుని రఘువీర్ గౌడ్, పల్లె రజినీకాంత్ గౌడ్, శ్రీశైలం, పిఎసిఎస్ డైరెక్టర్ పల్లె శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ భూపతి గళ్ళ రాజు, ఆదిభట్ల మున్సిపాలిటీ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేసిన జడ్పీసీ.



శోక సంద్రంలో రెండు కుటుంబాలు. మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు మండల కేంద్రంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ కంకటి. నర్సయ్య గౌడ్ పెద్ద కుమారుడు కంకటి శ్రీనివాస్ గౌడ్ మరియు ఏపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని వంకుడొత్. అర్జున్ పమర్ మృతిచెందగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన గూడూరు జడ్పిటిసి గుగులోత్ సుచిత్ర బాలు నాయక్ మాట్లాడుతూ ఏడీఈ గా జనగం లో విధులు నిర్వహిస్తున్న ఆయన గత 20 రోజుల క్రితం పేరాల్సిస్ తో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోమాలోకి వెళ్లడం జరిగింది. సోమవారం నాడు బీపీ ఎక్కువై తుది శ్వాస విడిచారు. అని జడ్పిటీసీ సూచిత్ర తెలియజేయడం జరిగింది. ఈ సంతాప ప్రాంగణంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీలు,వార్డ్ మెంబర్లు,కార్యకర్తలు, ప్రముఖులు, గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మృతుడి కుటుంబానికి బియ్యం వితరణ.




గూడూరు మండలంలోని ఛకృతండా గ్రామానికి చెందిన పుప్పాల.కృష్ణ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా గ్రామ సర్పంచ్? బానోతు.మంగా బాలాజీనాయక్? మృతుడి కుటుంబాన్ని, పరామర్శించారు. అలాగే రూ.5.400 వ్యయంతో క్వింటా బియ్యాన్ని కృష్ణ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంగా బాలాజీనాయక్? మాట్లాడుతూ.. టీఆర్?ఎస్? పార్టీ తరుపున కృష్ణ కుటుంబానికి అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. చిన్న వయస్సులోనే కృష్ణ మృతిచెందడం కుటుంబానికి తీరని లోటని అన్నారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్?ఎస్? గ్రామ అధ్యక్షుడు లక్కం సంజీవ, ఉప సర్పంచ్? లింబా, వార్డు సభ్యులు లకావతు.నరేశ్?, లకావత్?.ఉపేంద్ర, భూక్య.ఈరమ్మ, పార్టీ నాయకులు అజ్మీర.లాక్య, వాంకుడోతు.వెంకన్న, పుప్పాల. రాంచంద్రు, బానోతు. భద్రు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని భారత ప్రధాని చేయడమే లక్ష్యం...

● రాష్ట్ర కిసాన్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు వంచ వెంకట్ రెడ్డి...





కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు మాజీ టిపిసీసీ అధ్యక్షులు పోన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల పార్టీ అధ్యక్షులు వంచ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర కిసాన్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు వంచ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.....దేశ ఐక్యత కోసం రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడో యాత్ర హైదరాబాద్ నెక్లెస్ రోడ్డుకు చేరుకున్న సందర్భంగా రాహుల్ గాంధీతో యాత్ర విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివేళ్తున్నామని,యాత్రతో కాంగ్రెస్ పూర్వ వైభవం వస్తుందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా భావించి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.ఆనంతరం జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరి శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు కోడూరి మహాత్మాచారి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## సూర్యాపేట జిల్లాలో దారుణంగా గావించబడ్డ ధరావత్ నిఖిల్ నాయక్ హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని శాంతియుత ర్యాలీ తీసిన రాష్ట్ర లైవ్ టీం




సూర్యాపేట జిల్లాలో దారుణంగా హత్య కావించబడ్డ ధరావత్ నిఖిల్ నాయక్ కుటుంబాన్ని న్యాయం చేయాలంటూ జిల్లాలో శాంతియుత ర్యాలీ తీసిన గిరిజన లంబాడా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ యాదవ్ గారు మరియు గిరిజన ఐక్యవేదిక అధికార ప్రతినిధి రవిరాథోడ్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి భూక్య అజయ్ నాయక్ మరియు వివిధ సంఘాల నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు

# రాయికోడ్ లో ఘనంగా ఎంపీ బీబీపాటిల్ జన్మదిన వేడుకలు



సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన రాయికోడ్ లో మంగళవారం జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు, ఎంపీ బీబీ పాటిల్ జన్మదిన సందర్భంగా పాటిల్ ముందుగా రోగులకు మందులకిట్లను పంపిణీ చేసి,అనంతరం శ్రీ భద్రకాళి సామెత వీరభద్రేశ్వర స్వామి వారికి అభిషేకం పూజా కార్యక్రమంలో నిర్వహించారు, ఆలయ సిబ్బంది అర్చకులు ఎంపీకి స్వాగతం పలికారు, అనంతరం ఎంపీ బీబీ పాటిల్ కేక్ ను కట్ చేసి పెద్దలకు తెరస నాయకులకు కార్యకర్తలకు తినిపించారు, శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మల్లికార్జున్ పటేల్, ఎంపీపీ మమత అశోక్, ఆత్మ కమిటీ చైర్మన్ చేవెళ్ల విట్టల్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిద్ధన పాటిల్, తెరాస మండల అధ్యక్షులు బసవరాజు పటేల్, ప్రధాన కార్యదర్శి శంకర్, మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మారుతి,వరం వైస్ ప్రెసిడెంట్ తుకారం, సర్పంచ్ పోరం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామాల అధ్యక్షులు, తెరాస నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉద్యమ అమరుల ఆశయాలను కొనసాగిద్దాం







న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి నాటి ఖమ్మం జిల్లాలో విప్లవ పార్టీ నిర్మాణానికి బత్తుల వెంకటేశ్వరరావు ఎనలేని కృషి చేశాడని వారి ఆశయాల సాధన కోసం ప్రతిన బూనుదామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి పిలుపునిచ్చారు. న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం అశ్వాపురం మండల కేంద్రంలో బత్తుల వెంకటేశ్వరరావు స్తూపం వద్ద జెండా ఆవిష్కరించి అనంతరం ఏ ఐ కె ఎమ్ ఎస్ జిల్లా నాయకులు బండ్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన అమరవీరుల సంస్మరణ సభలో మోరా రవి మాట్లాడుతూ.. అమరుడు బత్తుల వెంకటేశ్వరరావు నాటి జిల్లా కార్యదర్శి గా , రాష్ట్ర కమిటీ సభ్యుడుగా నాయకత్వం వహిస్తూ గ్రామాల్లో భూమి పోరాటాలను, కూలి రేట్ల సమస్యపై, కరువు సమస్యపై పోరాటాలు నిర్వహించాడన్నారు. రహస్య జీవితాన్ని గడుపుతూ పార్టీ కార్యక్రమాలు సాగించాడన్నారు. ఖమ్మం-వరంగల్ ఫారెస్ట్ ఉద్యమ నిర్మాణంలో కామ్రేడ్ పోట్ల రామనరసయ్య , కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి తో కలిసి ముఖ్యమైన పాత్రను నిర్వహించాడని తెలిపారు. ఈ క్రమంలోనే పగిడేరు ప్రాంతంలో భూస్వాములపై సాయుధ దాడులు జరిగాయని, ఈ ఘటనలలో కామ్రేడ్ బత్తుల ప్రముఖ పాత్ర వహించాడన్నారు. ఈ ఘటనల తర్వాత పాల్వంచ ప్రాంతంలోకి ఉద్యమాన్ని విస్తరింప చేయాలని కార్యక్రమంలో భాగంగా కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, బత్తుల వెంకటేశ్వరరావు నాయకత్వంలోని దళం గొందిగూడెం గ్రామం మీదుగా ప్రయాణం చేస్తుండగా అక్కడి హోంగార్డు గుండాలు ఆకస్మికంగా దాడి చేసి, దళసభ్యుడు సూర్యనారాయణ ను అక్కడికక్కడే చంపి వేసి కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వరరావు, బిజ్జం వెంకన్నలను తాళ్లతో కట్టేసి అనేక చిత్రహింసలకు గురి చేసి పోలీసులకు పట్టించారన్నారు. రెండు రోజుల తర్వాత పోలీసులు ఇద్దరు కామ్రేడ్స్ ను అప్పటి పోలీసు మంత్రి నరహంతకుడు, పచ్చి కమ్యూనిస్టు వ్యతిరేకైన జలగం వెంగళరావు ఆదేశాల మేరకు, మామిళ్ళవాయి అడవిలో బూటకపు ఎన్కౌంటర్ పేర కాల్చి చంపి, ఆదరా బాదరాగా దహనం చేశారన్నారు. ఆ విధంగా ఖమ్మం జిల్లా విప్లవ ప్రజా ఉద్యమ నిర్మాణం తొలి దశలోనే కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వరరావు మరణం తీవ్రమైన నష్టాన్ని కలిగించిందన్నారు. ఆనాడు రాష్ట్రంలో వెంగళరావు ప్రభుత్వం విప్లవకారుల ఎడల, విప్లవ ప్రజానీకం యెడల క్రూరమైన, కర్కశమైన విధానం అవలంబించిందని, నిరాయుధంగా పట్టుబడిన విప్లవకారులను, విప్లవ సానుభూతిపరులను వర్ణింప శక్యంగాని చిత్రహింసలకు గురిచేసి చెట్లకు కట్టి కాల్చిచంపి ఎన్కౌంటర్లలో చనిపోయారని ప్రకటించే విధానం అమలులోకి వచ్చిందన్నారు. కానీ బత్తుల వెంకటేశ్వరరావు లాంటి ఎందరో కామ్రేడ్స్ ను క్రూరంగా కాల్చివేసినా ప్రజా ఉద్యమం అణిగిపోలేదని తెలిపారు. ఒక వీరుడు మరణిస్తే వేల మంది ప్రభవింతురు అన్న విధంగా కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వరరావు స్థానంలో నేడు అనేకమంది బత్తుల వెంకటేశ్వరరావులు ఉద్భవించారన్నారని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో ఉద్యమాన్ని మరింత విస్తృత పరుస్తూ, పటిష్ట పరుస్తూ, నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యంతో, వ్యవసాయ విప్లవ ఉద్యమ నిర్మాణం కోసం, నాటి నుండి నేటి వరకు పొట్ల రామ నరసయ్య, కాచనపల్లి అమరులు, ముస్మిఅమరులు, మురళి, గణేష్, మాధవన్న , సురేష్ ఎల్లన్న, పగడాల వెంకన్న, దొరన్న , బాటన్న, లింగన్న వంటి యోధులు సుమారు 20వేల మంది భారత విప్లవ ఉద్యమంలో అసువులు బాశారని, వారి ఆశయాల సాధన కోసం మరింత కృషి సాగించడం ద్వారానే అమరులకు నిజమైన నివాళి అవుతుందని, అందుకోసం ప్రతిన బూనుదామనీ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు బండ్ల వెంకటేశ్వర్లు, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరరావు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కుంజా కృష్ణ పావురాల లాలయ్య, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు మూతి మహాలక్ష్మి, భద్రమ్మ జ్యోతి ,కనితి, భూపతి ,సోందే గోపమ్మ ,సమ్మయ్య, రాములు ,సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి రేగాతోనే మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని



● మండల అభివృద్ధిలో యువత ముఖ్యభూమిక పోషించాలి...
● బూర్గంపాడు మండలం యూత్ ఇంచార్జ్ హర్ష నాయుడు,సుధాకర్ రెడ్డి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రము లోని మార్కెట్ యార్డ్ లో జరిగిన సమావేశం లలో ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువకుల కీలకపాత్ర పోషించాలని , నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే రేగా కాంతారావు తోనే సాధ్యమని యువత మొత్తం రేగా కాంతారావు అడుగులు అడుగు వేసి ముందుకు సాగాలని యువతకు మండల ఇంచార్జ్ హర్ష నాయుడు సూచించారు... టీఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల యువజన అధ్యక్షుడు గోనెల నాని అధ్యక్షతన లో జరిగిన మండల యూత్ కమిటీ సమావేశంలో పినపాక నియోజక యూత్ సభ్యులూ మండల యూత్ అబ్జర్వర్ ఇంచార్జ్ హర్ష నాయుడు పాల్గొన్నారు...ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు. భవిష్యత్ రోజుల్లో రాజకీయాల్లో యువకులు అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రచారం చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పినపాక నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని అందరికి తెలిసేలా గ్రామాల్లో యువత భాధ్యత తీసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలనన్నారు. ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులను కలుపుకొని రాజకీయాలు చేయాలన్నారు. టీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేస్తే పదవులు వస్తాయన్నారు. టీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే రేగా కాంతారావు తోనే సాధ్యమన్నారు. అనంతరం నాని మాట్లాడుతూ నియోజకవర్గంలోనే మన మండలం లో పినపాక నియోజకవర్గం లోనే యూత్ రోల్ మోడల్ గా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ యూత్ అధ్యక్షుడిగా కన్నెపిల్ల సతీష్, ప్రధాన కార్యదర్శిగా శ్యామకురి సతీష్, ఉపాధ్యక్షులుగా బర్లకామేశ్వరరావు, కేసుపాక రామకృష్ణ లను గ్రామ యువత ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో బూర్గంపహాడ్ యూత్ మండల అధ్యక్షులు గోనెల నాని, ప్రధాన కార్యదర్శి యడమ కంటి సుధాకరరెడ్డి , మండల వైస్ ప్రెసిడెంట్ భగవాన్ రెడ్డి ,నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల కోటి పూర్ణ చంద్ర , విద్యార్థి విభాగ నాయకులు వంశీ, మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరరావు , సారపాక టౌన్ ఉపాధ్యక్షులు చిరంజీవి మండల యూత్ నాయకులు తోకాల సతీష్, కోట రమేష్ ,కేసుపాక మాహేష్, మందా ప్రసాద్,కుమ్మరి పల్లి నాగరాజు, గుండె సతీష్, తోకల శివ, తోకలా నాగరాజు, తోకల పండు, వంశీ ,విజయ్, డెగల నవీన్, సాయి రామ్, యువత తదితరులు పాల్గొన్నారు.

# ఆదిభట్ల మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఆదిభట్ల మున్సిపాలిటీలోని ఫిరంగి కాలువ 9వ వార్డులో అండర్ డ్రైనేజీ నిర్మాణం కొరకు 28 లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన చేసిన ఆదిభట్ల ముద్దుబిడ్డ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్ధికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.ఆదిభట్ల కొంగర రోడ్డు మార్గంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో బ్రిడ్జి పనులు బీటి రోడ్డు పనులు జరుగుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా ఆదిభట్ల ప్రజలు అభివృద్ధికి కృషి చేస్తున్న నిరంజన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్, గ్రామ పెద్దలు పల్లె సాయిబాబా గౌడ్ , గుడి దేవుని రఘువీర్ గౌడ్, పల్లె రజినీకాంత్ గౌడ్, పెద్ద కురుమ శ్రీశైలం , పిఎసిఎస్ డైరెక్టర్ పల్లె శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ భూపతి గళ్ళ రాజు, ఆదిభట్ల మున్సిపాలిటీ అధికార

# జన్మదిన సందర్భంగా అన్నదానం....

● ఘనంగా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దూడల కనకయ్య గౌడ్ జన్మదిన వేడుకలు...




జనగాం నియోజకవర్గం బచ్చన్నపేట మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దూడల కనకయ్య గౌడ్ (ఇటికాలపల్లి గ్రామ ఎంపిటిసి) బర్త్ డే సందర్భంగా మంగళవారం రోజున ఇటికాలపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 250 మంది విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు.విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుని తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకువచ్చేలా చదువుకోని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఆనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు వారిని శాలువాలతో సన్మానించి, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.జన్మదిన సందర్భంగా విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ లో భారీ చోరీ

డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలోని యాదవ నగర్ లో నివాసం ఉంటున్న తెల్లగొర్ల వరలక్ష్మి కృష్ణ, దంపతుల ఇంట్ల మంగళవారం తెల్లవారుజామున భారీ దొంగతనం జరిగింది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం 12 తులాల బంగారం,10 తులాల వెండి, 70 వేల రూపాయల నగదు,3 సెల్ ఫోన్ లను,గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని బాధితులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని క్లోజ్ టీం డాగ్ స్క్వాడ్ తో రంగంలోకి దిగిన పోలీసులు,సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఐ వెంకటరత్నం, త్వరలోనే నిందితులను పటుకుంటామని అన్నారు



Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com